బ్రిటిష్ సమాధుల స్థలంలో ఆక్రమణలు తొలగించాలి

సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి

విశాలాంధ్ర - నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధిలోని చెక్కవారి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్న బ్రిటిష్ సమాధుల స్థలం అన్యాక్రాంతం అవుతున్నాయని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో ఆర్డీవో జయరాంను సీపీఐ నాయకులు కలిసి వినతిపత్రం అందజేశామని ఆయన తెలిపారు. సర్వే నంబర్ 9లో 46 సెంట్లు ప్రభుత్వ భూమి ఇక్కడ ఉందని, ఇప్పటికే చాలా వరకు స్థలం అన్యాక్రాంత మైందని, చుట్టుపక్కల ఆక్రమణలు తొలగించాలని కోరినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. నర్సీపట్నం ప్రధాన రహదారి విస్తరణ జరుగుతున్న నేపథ్యంలో బ్రిటిష్ సమాధుల ప్రాంతంలో ఆక్రమణలు తొలగించడానికి రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ స్థలం గతంలో పురావస్తు శాఖకు అప్పగించినట్లు చెప్పారు. రెవెన్యూ అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ స్థలాన్ని పరిరక్షించాలని వినతిపత్రంలో కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రాము నాయుడు, పట్టణ కార్యదర్శి జి .గురు బాబు తదితరులు పాల్గొన్నారు.

రవిబాబుకు ఎమ్మెల్సీ పదవిపై హర్షం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభ రవిబాబుకు గవర్నర్ కోటాతో అధికారిక ఎమ్మెల్సీగా ఎంపిక చేయడం పట్ల దుంబ్రిగుడ కేంద్రంలోని సోమవారం వైసీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ బ్యాంక్ చైర్మన్ బురిడీ కొములు నాయుడు, వైయస్సార్ ట్రస్ట్ స్టేట్ చైర్మన్ కమ్మిడి నిర్మల, ఆ పార్టీ సీనియర్ నాయకులు తంగుల రామదాసు, హరిబారికి రామనాయుడు, గంపరాయి మహంతి, దళపతి తుమ్మనాద్, పాంగి పరశురాం, పి.అశోక్ కుమార్, కమ్మిడి చినబాబు, ఎస్టీ కమిషన్ మెంబర్ కొర్రా రామలక్ష్మి అభినందనలు తెలిపారు.

హుకుంపేట: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మెన్ కుంభ రవి బాబును గవర్నర్ కోటలో ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రభుత్వం నియమించడంపై స్థానిక వైసీపీ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు కొర్ర కాసులమ్మ, కొంతిలి సర్పంచ్ రేగం రమేష్‌తో పాటు పలువురు సర్పంచ్లు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాసులమ్మ, రమేష్‌లు మాట్లాడుతూ జగనన్న పాలనలో కులమత బేధాలు లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఎస్టీ రిజర్వేషన్ ద్వారా కుంభ రవిబాబును ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాల సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు రేగం రమేష్, నైనీస్ అన్ని బాబు, సీనియర్ నాయకులు సూరిబాబు, కొండలరావు, కొండబాబు, చిన్నయ్య, దేవనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వారపు సంతలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - పెదబయలు: పెదబయలు మండలంలో జరిగిన వారపుసంతలో అసిస్టెంట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గిరిజన రైతులు పంటలు పండించిన వసుపు, పిప్పలు మోడీ ఎంత ధరలో కొనుగోలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ధరలు పట్టిక నియంత్రణ మేరకు ప్రతి రైతు వద్ద కొనుగోలు చేయాలని వర్తకులకు సూచించారు. తూనికల విషయంపై ఏమాత్రం అశ్రద్ధ వహించకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ హార్టికల్చర్ అధికారి సహాయ సంచాలకులు అశోక్, మండల వ్యవసాయ అధికారి అడ్డురి శ్రీనివాస్, హార్టికల్చర్ అధికారిణి డి.జ్యోత్స్నరాణి, అగ్రోస్ డైరెక్టర్ సన్యాసి, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మా పృథ్వీరాజ్, మండల వైస్ ఎంపీపీ రాజుబాబు, పెదబయలు ఎంపీటీసీ బొంజుబాబు పాల్గొన్నారు.

అరగడాపల్లిలో ప్రత్యేక వైద్య శిబిరం

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలోని లువ్వా సింగి పంచాయతీ అరగడపల్లి గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 45 మంది గిరిజన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన కొర్ర కవిత కుటుంబ సభ్యులైన తల్లి తమ్ముడు, చెల్లిని జి.మాడుగుల పోలీసుల సహాయంతో జి మాడుగుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందించారు. ఆరోగ్య కేంద్రాన్ని తరలించినందుకు సీఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాస్‌కి వైద్య సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శశికాంత్, ఎంపీహెచ్ఓ నడిగట్ల సూర్య ప్రకాష్, వైద్య సిబ్బంది శోభన్, కృష్ణకుమారి, మంగమ్మ, సంధ్యారాణి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్ విద్యార్థులకు సాయంత్రం వేళలో అల్పాహారాన్ని సోమవారం నుండి ప్రారంభించారు. శ్రీ సత్య సాయి సేవా సంస్థలు, గొట్టిపల్లి భజన మండలి సభ్యులు, విశాఖకు చెందిన సాయి భక్తుడు పిఎస్ఎన్ మూర్తి సంయుక్తంగా అల్పాహారాన్ని అందించారు. పాఠశాల హెచ్ఎం రుత్తల సన్యాసిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి ఆదర్శ గ్రామం కోఆర్డినేటర్ డబ్బీరు విజయ్ కుమార్, కన్వీనర్, కో -కన్వీనర్లు కోరాడ తమ్మి నాయుడు, డిపి రాజు, బాల వికాస్ కోఆర్డినేటర్ డబ్బీరు వెంకట సంతోష్ కిరణ్, వత్సవాయి కృష్ణమూర్తిరాజు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మావోయిస్టు గాలి నారాయణరెడ్డి అరెస్ట్

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు రెవెన్యూ డివిజన్లోని పోలీస్ స్టేషన్ పరిధిలో లంకపల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యుడు నారాయణరెడ్డి అలియాస్ రాజ్ కుమార్‌ను అరెస్టు చేసినట్లు సీఐ నాయుడు సోమవారం వెల్లడించారు. గాలి నారాయణరెడ్డి గతంలో 2020 సంవత్సరంలో ఒక వ్యక్తితో పరిచయమై మావోయిస్టు పార్టీలో చేరినట్లు తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు సబ్ డివిజన్ తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక నేరాలకు పాల్పడినట్లు పలు కేసులు ఉన్నాయన్నారు. 2021 నవంబర్ నెలలో ఎటపాక మండలం బండిరేవు గ్రామంలో మడివి రాజ్ కుమార్ అనే వ్యక్తిని హత్య చేశారని, అక్టోబర్ నెలలో చింతూరు మండలం మల్లంపేట గ్రామ శివారులో కూంబింగ్ నిర్వహిస్తున్న పోలీస్ పార్టీ హత్య చేయాలని ఉద్దేశంతో అడవిలో బూబీ ట్రాప్స్‌ఏర్పాటు చేసిన దాంట్లో ప్రధాన ముద్దాయి అన్నారు. 2023 జనవరి మొదటి వారంలో చింతూరు మండలం బర్రకన్నకోట గ్రామంలో ఇన్‌ఫార్మర్ సోయం సుబ్బయ్య అనే వ్యక్తిని హత్య చేసిన దాంట్లో ఉన్నట్లు తెలిపారు. పట్టుబడిన మావోయిస్టు నుండి స్వాధీనం చేసుకున్న ఒక ప్రెషర్ కుక్కర్, డిటోనేటర్లు కరెంట్ వైర్లు ఇనుప ముక్కలు తదితర వాటిని స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అప్పలనాయుడు తెలిపారు.

కన్వెన్షన్ సెంటర్ పనుల పరిశీలన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు చీమలాపల్లిలో కన్వెన్షన్ సెంటర్ నిర్మాణం పనులను స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు ఆదివారం పరిశీలించారు. నాణ్యతలో రాజీ లేకుండా, క్రమ పద్ధతితో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టరుకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 95వ వార్డులో భారీ ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ 95వ వార్డు సోషల్ మీడియా కన్వీనర్ కంచిబోయిన సంతోష్, నాయకులు బొడ్డ దేముడుబాబు, పులమరశెట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - ఆనందపురం: జనసేన క్రియాశీలక సభ్యత్వం నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని జనసేన నాయకులు అల్తి అప్పలరాజు (రాజు) తెలిపారు. ఈనెల 28వ తేదీ వరకు సభ్యత్వాన్ని స్వీకరించవచ్చని, పాతవారు రెన్యువల్ చేయించుకోవాలని అన్నారు. ఈ సభ్యత్వం వల్ల వారి కుటుంబాలకు ప్రమాదవశాత్తు ఏమి జరిగినా ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అన్నారు. జనసేన పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుందని తెలియజేశారు.

అభివృద్ధి పనులు చేపట్టాలి

విశాలాంధ్ర - గోపాలపట్నం: 92వ వార్డు (గోపాల పట్నం మండలం), 89వ వార్డు (పెందుర్తి మండలం)లో భాగమైన కంపరపాలెం నుండి మేగాద్రిగడ్డ మీదుగా నరవ వెళ్లే రహదారిని బిటి రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరుతూ శ్రీ నవభారతి యువజన సంఘం ఆధ్వర్యంలో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావును కలిసి వినతి అందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కంపరపాలెం నవభారతి యువజన సేవా సంఘం అధ్యక్షులు కంపర రామకృష్ణ, కంచిపాటి మురళి, కంపర కోటేశ్వరరావు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కిటకిటలాడిన బైరవాలయం

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామివారి క్షేత్ర పాలకుడు బైరవస్వామివారి ఆలయం సోమావతీ అమావాస్య సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచి మధ్యహ్నం వరకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, ఒడిశా నుంచి స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. సర్వగ్రహ దోష నివారణార్థం ఆలయ పరిసరాల్లో నూనె దీపాలు వెలిగించారు. భక్తుల రద్దీని ముందుగానే ఊహించిన ఏఈవో , పర్యవేక్షణాధికారి ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక చర్యలు చేపట్టారు.

లోగో ఆవిష్కరణ

విశాలాంధ్ర - పెద గంట్యాడ: దేశానికి సేవ చేసి వచ్చిన మాజీ సైనికులైన రంగబాబు సారిపిల్లి, పప్పల శ్రీనివాస్‌రావులు గాజువాక ఉడా కాలనీ చైతన్య కాలేజీ ప్రక్కన నెలకొల్పనున్న జవాన్స్ స్పోర్ట్స్ అండ్ స్టేషనరీ వ్యాపార లోగోను ఆవిష్కరించారు. అండర్ 19 వరల్డ్ ఛాంపియన్ ఎండి షబ్నమ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇన్‌చార్జి తిప్పల దేవన్ రెడ్డి, 75వ వార్డు కార్పొరేటర్ లక్ష్మి బాయి రమణారెడ్డి, వార్డు వైసీపీ ప్రెసిడెంట్ బుజ్జి, యూబీసీ బీటీసీ బాక్సింగ్ కోచ్‌లు డా. ఆర్.గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ కార్డులు పొందాలి

విశాలాంధ్ర - చీడికాడ: రోగులు ఆయుష్మాన్ భారత్ కార్డును పొంది వాటి సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీవో జయప్రకాషరావు అన్నారు. మండలంలోని పెదగోగాడ హాస్పటిల్‌ని సోమవారం తనిఖీ చేసి మాట్లా దారు. ఆన్లైన్‌లో బయోమెట్రిక్ ద్వారా అర్హులను గుర్తించి వారికి కార్డులు అందజేస్తామన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిణి ఉషాచైతన్యకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అనంత పద్మనాభుని నిత్య కళ్యాణం

విశాలాంధ్ర - పద్మనాభం: మండలంలో కొలువైయున్న అనంత పద్మనాభ స్వామి ప్రాంగణంలో ఉన్న కుంతీ మాధవ స్వామి ఆలయంలో సోమవారం ఉదయం అనంత పద్మనాభుని నిత్య కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. విశాఖపట్నం జిల్లా వ్యవసాయ సహాయ మండలి అధ్యక్షులు పెదబాబు దంపతులు స్వామివారిని దర్శించుకుని కళ్యాణాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ కంటిపోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఏయూ వీసీ ప్రసాద రెడ్డిని బర్తరఫ్ చేయాలి

సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి పైడిరాజు

విశాలాంధ్ర - విశాఖ: మరో మూడు సంవత్సరాలలో వంద వసంతాలు పూర్తి చేసుకుంటున్న ప్రఖ్యాత ఆంధ్ర విశ్వ విద్యాలయం ఉప కులపతి పీవీజీడీ ప్రసాదరెడ్డి వైసీపీ నాయకుడిగా వ్యవహరిస్తూ ఏయూ పరువు ప్రతిష్టలు దిగజార్చారని, అతనిని తక్షణం విధులు నుండి బర్తరఫ్ చేయాలని సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మార్చి 13వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో అధికార వైసీపీ అభ్యర్థి ఎస్.సుధాకర్ విజయం కోసం ఆదివారం ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలతో జరిగిన సమావేశంలో రాజ్యాంగ పదవిలో ఉన్న వీసీ పాల్గొని, నియమావళిని ఉల్లంఘించారని విమర్శించారు. కట్టమంచి రామలింగారెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయులు నడిపిన విశ్వ విద్యాలయం విలువలను ఆయన మంటగలిపారని అన్నారు. ఇటువంటి ఉప కులపతిని వెంటనే విధులు నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్నికల కమిషన్‌కి, రాష్ట్ర గవర్నర్‌కి సిపిఐ తరుపున ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

తుమ్మపాల షుగర్స్‌ను దివాలా సంస్థగా ఎలా ప్రకటిస్తారు...?

విశాలాంధ్ర - అనకాపల్లి: లక్షలాది మంది రైతుల భాగస్వామ్యంతో సహకార రంగంలో నడిచే తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీని రైతులతో సంప్రదించకుండా ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు దివాలా సంస్థగా ఎలా ప్రకటిస్తారని అఖిలపక్ష ప్రజాసంఘాల నాయకులు ప్రశ్నించారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకులు వైఎస్ భద్రం, ఆమ్ ఆద్మీ పార్టీ నేత కొణతాల హరినాథ్ బాబు ,ప్రజా రాజకీయ వేదిక కన్వీనర్ సురేష్ బాబు, ముక్కామల చిన్ని తదితరులు మాట్లాడుతూ రైతుల ప్రమేయం లేకుండా జనరల్ బాడీ సమావేశం నిర్వహించకుండా, ఆ సంస్థను దివాలా సంస్థగా ప్రకటించడం దుర్మార్గమని వారు మండిపడ్డారు. ఈ ఫ్యాక్టరీపై ఆధారపడి వందలాదిమంది జీవిస్తున్నారని అన్నారు. దీన్ని దివాలా సంస్థగా పరిగణించి ఈ భూమిని కబ్జా చేయడానికి కొంతమంది పెద్దలు ప్రయత్నం చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ స్థలాన్ని అమ్మాలనే ఆలోచన విరమించుకోవాలని హెచ్చరించారు.

ఎమ్మెల్సీలుగా కుంభ రవిబాబు, కోలా గురువులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇద్దరికి ఎమ్మెల్సీ పదవులు దక్కాయి. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 2014లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన కోలా గురువులు ప్రస్తుతం మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్‌గా పదవిలో కొనసాగుతుండగానే సోమవారం ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ పదవిని వైసీపీ అధిష్టానం ప్రకటించింది. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో మత్స్యకార సామాజిక వర్గంలో మంచి నేతగా పేరున్న కోలా గురువులు అధిష్టానం నిర్ణయాలకు కట్టుబడి ఉండడమే కారణంగా ఈ ఎమ్మెల్సీ దక్కినట్లు ఆయన వర్గీయులు తెలియజేశారు. అయితే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ కోసం ఆశించిన గురువులకు ఎమ్మెల్సీ స్థానం

కట్టబెట్టి దక్షిణ నియోజకవర్గంలో వర్గ పోరును కట్టిడి చేసే ప్రయత్నంలో భాగంగానే ఈ ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టారని ప్రచారం సాగుతుంది. గతంలో ఎస్.కోట ఎమ్మెల్యేగా గెలుపొంది ప్రస్తుతం వైసీపీ ప్రభుత్వంలో ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా పదవిలో కొనసాగుతున్న డాక్టర్ కుంభా రవి బాబుకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానం ప్రకటించారు. అయితే రవిబాబు వచ్చే ఎన్నికల్లో అరకు శాసనసభ నియోజకవర్గంలో నుంచి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నట్లు జోరుగా ప్రచారాలు సాగుతున్న నేపథ్యంలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ప్రకటించడంతో ప్రస్తుత అరుకు సెట్టింగ్ ఎమ్మెల్యే చెట్టి పాల్గుణకు లైన్ క్లియర్ అయినట్లు నియోజకవర్గ కేడర్ తెలియజేస్తున్నారు.

పీవీటీజీ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి

కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర - పాడేరు: పివిటిజి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, సబ్ కలెక్టర్లు, తహశీల్దారులతో సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఫారం 6బి సేకరణ, భూముల రీసర్వే, ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ, మ్యుటేషన్ల తరస్కరణపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన పివిటిజిలందరినీ ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. ఫారం 6బి పత్రాలు సేకరణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫారం 6బి సేకరణలో పాడేరు, ముంచింగ్‌పుట్టు, జి.కె. వీధి చింతపల్లి, వై.రామవరం, చింతూరు మండలాలు వెనుకబడి ఉన్నాయని అన్నారు. రానున్న పదిహేను రోజుల్లో పురోగతి సాధించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ జె.శివ శ్రీనివాసు, పాడేరు ఐటిడిఏ పిఓ రోణంకి గోపాల క్రిష్ణ, రంపచోడవం ఐటిడిఏ పీఓ సూరజ్ ధనుంజయ్ గనోరే, సబ్ కలెక్టర్ వి.అభిషేక్, డి ఆర్ ఓ అంబేద్కర్, సర్వే సహాయ సంచాలకులు వై.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఒత్తిడి లేని విద్యా విధానంతోనే పిల్లలకు బంగారు భవిత!

విశాలాంధ్ర - గాజువాక: ఒత్తిడి లేని విద్యా విధానంతోనే భావి భారత పౌరులైన పిల్లలకు బంగారు భవిత ప్రాప్తిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం హర్యానాలోని ఇంద్రధనస్సు ఆడిటోరియంలో నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయన్స్ ఆధ్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ-2020 చర్చావేదిక కార్యక్రమం నిర్వహించారు. హర్యా నాలో గల డీసీఎం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అధినేత డాక్టర్ అనిరుధ్ గుప్త సారథ్యంలో జరిగిన ఈ చర్చా వేదిక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నుంచి స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ అధినేత మళ్ళ రాము నాయుడు గుజరాత్ నుంచి కిరణ్ సేఠీ, పంజాబ్ నుంచి సాగరికా రాయ్, ఢిల్లీ నుంచి అశోక్ థాకూర్ పాల్గొన్నారు. స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ అవలంబిస్తున్న ఒత్తిడిలేని విద్యా విధానం, రాము నాయుడు, వాణిశ్రీ దంపతులు కనిపెట్టిన ఎడ్యు ఈజీ విధానం గురించి పూర్తిగా వివరించారు.

ఈ కార్యక్రమాన్ని పూర్తిగా తిలకించిన హర్యానా రాష్ట్ర విద్యా శాఖ మంత్రి కన్వర్ పాల్ గుర్జర్ మాట్లాడుతూ అతి త్వరలోనే పై నాలుగు స్కూల్స్‌ను అధికారికంగా సందర్శించి, పిల్లలు చేస్తున్న కార్యక్రమాలను స్వయంగా చూస్తానని తెలిపారు. విశాఖపట్నంలో మళ్ళ రామునాయుడు, వాణిశ్రీ దంపతులచే నిర్వహించబడుతున్న స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్ పాఠశాలలో అనుసరిస్తున్న ఎడ్యు ఈజీ విధానాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్టి చైర్మన్ ప్రొఫెసర్ దినేష్ ప్రసాద్ సక్లాని, పద్మశ్రీ అవార్డు గ్రహీత గీత్ సేఠీ, ప్రపంచ బిలియర్డ్స్ ఛాంపియన్ గీత్ సిరిరాం సేఠీ, నీసా ప్రెసిడెంట్ కుల భూషణ్ శర్మ, థామస్ అంతోని ప్రసంగించారు.

అభివృద్ధి, సంక్షేమానికి సహకరించండి

విశాలాంధ్ర - చింతపల్లి: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు బడుగు బలహీన వర్గాలకు చేరవేసేందుకు, అదేవిధంగా మారుమూల గ్రామాల అభివృద్ధికి అధికారులు సహకరించాలని మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి అన్నారు. మండల పరిషత్ సమావేశం మందిరంలో ఎంపీడీవో లాలం సీతయ్య అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సాధారణ సర్వసభ సమావేశంలో జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జైతి రాజులమ్మలతో కలిసి మాట్లాడారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి గ్రామానికి సిమెంటు రహదారుల నిర్మాణానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిధులు లేని సమావేశాలు తమకెందుకు అంటూ సమావేశాన్ని మండలంలోని వివిధ పంచాయతీలకు చెందిన అత్యధిక సర్పంచ్‌లు బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు గోపి నాయక శారద, సాగిన వెంగళరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత, ఏటిడబ్ల్యూఓ జయ నాగలక్ష్మి, ఎంఈఓ ప్రసాద్, ఐసిడిఎస్ ఇన్చార్జి సూపర్వైజర్ రమ్య, విద్యుత్ శాఖ ఏఈ రమణ, గ్రామీణ నీటిపారుదల శాఖ ఏఈ స్వర్ణలత, ఈవోపీఆర్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్చ్ నిర్మాణంపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: పట్టణంలోని రాజుగారి బీడు వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఆర్చ్‌పై నామవరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు మోర్త సింహాచలం సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

ఆర్చ్ నిర్మాణం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కాలువలు కుదించుకుపోతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

వీసీ ప్రసాదరెడ్డిని తొలగించాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - విశాఖ: నగరంలోని దసపల్లా హోటల్‌లో డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో వీసీ ప్రసాద్ రెడ్డి పాల్గొని యూనివర్సిటీ ప్రతిష్టను దిగజార్చారని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.ఫణీంద్ర కుమార్, ఏఐఎస్ఎఫ్ విశాఖ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు విమర్శించారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి, ఆర్ జె డి ప్రతాప్ రెడ్డిలను విధుల నుండి తొలగించాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ ఎమ్మెల్సీలు గెలుపే లక్ష్యంగా ఆర్జేడీ ప్రతాపరెడ్డి స్వయంగా మీటింగ్ పెట్టి డిఇఓ, ఎంఇఓ, హెచ్ఎంలను ప్రచారంలో భాగస్వాములు కావాలని వాళ్లపై ఒత్తిడి తీసుకువచ్చారని అన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రసాద్ రెడ్డి పాల్పడుతున్న అవినీతిపై ఏఐఎస్ఎఫ్, ఇతర విద్యార్థి సంఘాలు అనేకసార్లు ఆందోళనలు చేసినా ఇంత వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎల్‌జె నాయుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు శేఖర్, సింహ, ప్రగతి, ప్రవీణ్, కిరణ్, మనోహర్, ప్రదీప్ ఎస్ఎఫ్ఐ నాయకులు గౌతమ్ పాల్గొన్నారు.

మార్చి 20 నుంచి ప్రీ పీహెచ్‌డీ పరీక్షలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ హబ్‌లో ప్రవేశం పొందిన వారికి మార్చి 20వ తేదీ నుంచి ప్రీ పీహెచ్‌డీ పరీక్షలను నిర్వహించనున్నట్లు ఏయూ టి డి ఆర్ హబ్ డీన్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తెలియజేశారు. దీనికి సంబంధించిన వివరాలను సోమవారం ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. సబ్జెక్టుల వారీగా పరీక్ష తేదీలు త్వరలో వెల్లడిస్తామన్నారు. ఈనెల 28వ తేదీలోగా ఆన్లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏయూ టీడీఆర్ హబ్ వెబ్సైట్లో సంబంధిత వివరాలను నమోదు చేసి నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చని, ట్రాన్స్ డిసిప్లినరీ రీసెర్చ్ హబ్‌లో ప్రవేశం పొంది 18 నెలల కాలం పూర్తయిన వారు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

పోతురాజు బాబు ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర - రావికమతం: కళ్యాణపులోవ తిరునాళ్లు సోమవారంతో ముగిసాయి. ఈ నెల 18, 19, 20 తేదీల్లో తిరునాళ్లు జరిగిన సంగతి తెలిసిందే. 18న 90 వేల మంది హాజరు కాగా 19న రెండు లక్షల వరకూ, 20న 10వేల మంది వరకూ యాత్రీకులు తరలి వచ్చారు. భక్తుల ద్వారా ఈ ఏడాది రూ.14.60.102 ఆదాయం సమకూరినట్టు ఎండోమెంటు అధికారి మురళీకృష్ణ తెలిపారు. ఈవో మురళీకృష్ణ, కొత్తకోట ఎస్ఐ విభీషణరావు పర్యవేక్షణలో 40 మంది శ్రీవారి భక్తులు సాంప్రదాయంగా పంచెకట్టు వేసుకుని హుండీలను లెక్కించారు. అలాగే హుండీ ద్వారా వచ్చిన రూ.7.45,472 మొత్తాన్ని కొత్తకోట బ్యాంకులో స్వామి వారి ఖాతాలో జమచేసినట్టు ఈవో తెలిపారు.

సీతంరాజు సుధాకర్‌ని గెలిపించుకుందాం:ఎమ్మెల్యే

విశాలాంధ్ర -యలమంచిలి /రూరల్: త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కార్యాచరణ రూపొందించినట్టు యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే యూ.వి.రమణ మూర్తి రాజు (కన్నబాబు) తెలిపారు. పట్టణ వైసీపీ అధ్యక్షులు బొద్దపు ఎర్రయ్యదొర అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలను ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని మంత్రులకు, ఎమ్మెల్యేలకు ఎప్పటికప్పుడు సమావేశాలు ఏర్పాటు చేస్తూ దిశా, నిర్దేశాన్ని చేస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిశీలకులు రొంగలి జగన్నాథం మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు లక్షల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద మొత్తంలో ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పి.రమాకుమారి, ఎంపిపి బి.గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా, కన్వీనర్ కర్రి శివ, వైసీపీ రూరల్ పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాధ్, వైసీపీ సీనియర్ నాయకులు సేనాపతి రాము, కౌన్సిలర్లు, సర్పంచ్ లు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విజ్ఞాన్ కాలేజీలో నూతన విద్యా బోధనపై అవగాహన

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: నూతన విద్యా బోధనపై ఎన్ఐటిటిటిఆర్ చెన్నై వారి అధ్యాపక శిక్షణా కార్యక్రమాన్ని విజ్ఞాన్ కళాశాలలో నిర్వహించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్, చెన్నై ప్రొఫెసర్ వి.శివకుమార్, డాక్టర్ వినోద్ కుమార్ అడిగోపులలు హాజరై బోధన విధానాలను వివరించారు. ఫలితాల ఆధారిత విద్య, 21వ శతాబ్దపు పాఠ్యాంశాలు, 40 దేశాలు బోధనా నిర్మాణం గూర్చి తెలిపారు. కళాశాల రెక్టార్ డా.వి.మధుసూధన్ రావు మాట్లాడుతూ ప్రస్తుత విద్యా వ్యవస్థ బోధనలో కొత్త మార్పులను స్వీకరించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.బి.అరుంధతి, వైస్ ప్రిన్సిపాల్ డా.కె.మధుసూధన రావు, కన్వీనర్ డా. సిహెచ్. హరిగోవిందరావు, డీన్ ఐక్యూఏసి, సమన్వయకర్త డా.ఎ. నాగ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు: డీఎల్‌పీఓ

విశాలాంధ్ర-కొయ్యూరు: ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వెల్ఫేర్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మహిళా పోలీసులు పాఠశాలలను అంగన్వాడీ కేంద్రాలను తనిఖి చేసి వివరాలు సి.ఆర్.మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని పాడేరు డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన డిఎల్పిఓ పౌష్టికాహార లోపం వున్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మాతా, శిశు మరణాలు సంభవిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. జలజీవన్ మిషన్ పనులు పన్నుల వసూళ్లు ముఖ ఆధారిత హాజరు త్రాగునీటి సరఫరా పౌర సేవలు పారిశుధ్య నిర్వహణ, స్పందన ఎన్నికల కోడ్ అమలు తదితర అంశాలపై సమీక్షించారు. మార్చి 31 నాటికి అన్ని పంచాయతీ లలో శతశాతం పన్ను వసూళ్లు పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ మేరీ రోజ్ ,ఈఓఆర్డీ ఆర్.పి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

యదేచ్ఛగా కోడిపందేలు

విశాలాంధ్ర - కొయ్యూరు: మహాశివరాత్రి పర్వదినం పేరు చెప్పి మండలంలోని పలుచోట్ల కోడిపందేలు యదేచ్ఛగా సాగుతున్నాయి. కోడిపందేలు జూద క్రీడలు చట్ట వ్యతిరేకమని పోలీసులు గిరిజనులను చైతన్య పరుస్తూ కోడి పందాలు పేకాట వంటి వాటిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేస్తుండడంతో అడపాదడపా ఒకటి రెండు చోట్ల తప్పితే పందాల నిర్వహణ జరిగేది కాదు. అయితే ఈ ఏడాది మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొయ్యూరు పెదమాకవరం తదితర ప్రాంతాల్లో కోడిపందాలు పేకాట వంటివి యదేచ్ఛగానే నిర్వాహకులు కొనసాగిస్తుండటం పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. పగలు కోడిపందాలు రాత్రులు పేకాట వంటి జూద క్రీడలు నిర్వహిస్తున్నారనే బహిరంగ విమర్శలు ఉన్నాయి. స్థానికంగా ఉన్న కొందరు నేతలు పెద్దలు మధ్యవర్తులుగా వ్యవహరిస్తూ పందాలు జూదాలు నిర్వహిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు.

విధి నిర్వహణలో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - చింతూరు: చింతూరు మండలంలోని మోతుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణితశాస్త్రం బోధిస్తున్న ఎమ్ టి ఎస్ రస్కిన్ సోమవారం ఉదయం విధుల్లో ఉండగా గుండె పోటు వచ్చింది. హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు గుర్తిం చారు. రస్కిన్ గతంలో చింతూరు మండల విద్యాశాఖాధికారి గా కొంతకాలం పనిచేశారు. ఉద్యోగ తొలినాళ్లలో దేవీపట్నం మండలంలోని పలు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశారు. ఆయన యుటిఎఫ్‌లో మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాయకుడుగా పనిచేసి ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ఎంతగానో కృషి చేశారు. మృతదేహాన్ని రంపచోడవరానికి తరలించారు. ఆనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. దేవీపట్నం యుటిఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పండా శ్రీనివాసరావు, అరుణ్ కుమార్, చింతూరు యుటిఎఫ్ నాయకులు పండ కృష్ణయ్య, బొగ్గా ముత్తయ్య, భీమయ్య, కవిత తదితర యుటిఎఫ్ ఉపాధ్యాయ నాయకులు తమ ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

రియల్టర్‌ను కిడ్నాప్ చేసిన రౌడీ షీటర్, ఇద్దరు కానిస్టేబుళ్లు

విశాలాంధ్ర బ్యూరో -విశాఖ పట్నం: డబ్బు కోసం ఇద్దరు పోలీస్ కానిస్టేబుల్‌తో కలిసి ఓ రియల్టర్ కిడ్నాప్‌నకు పాల్పడిన హేమంత్ అనే రౌడీ షీటర్ ఈ నెల 15 వ తేదీన మధు సూ దన రావు అనే రియల్టర్ కిడ్నాప్ జరిగినట్లు విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ సోమవారం సాయంత్రం మీడియా సమావేశంలో వెల్లడించారు. 17 వ తేదీన పోలీసులకు మధుసూదనరావు ఫిర్యాదు చేశారని తెలియజేశారు. రియాల్టర్ మధుసూదన్‌రావు నుంచి ఏడున్నర లక్షలు కిడ్నాపర్లు వసూలు చేసినట్లు సీపీ తెలియజేశారు. విల్లా కొనుగోలు చేస్తామని మధు సూదన రావును పిలిపించిన హేమంత్ కుమార్, మరో పది మందితో కలిసి కిడ్నాప్ నకు రౌడీ షీటర్ హేమంత్ పాల్పడినట్లు తెలియజేశారు. వీరిలో అప్పలరాజు, రాంబాబు అనే ఇద్దరూ కానిస్టేబుల్‌లు అని సీపీ తెలిపారు. ఈ ఇద్దరు కానిస్టేబుల్‌లు అల్లూరి జిల్లాలో గంజాయి స్మగ్లింగ్ కేసులో గతంలో అరెస్ట్ అరెస్టు అయ్యారని వెల్లడించారు. జైలులో పరిచయం అయిన హేమంత్ డబ్బుల కోసం ఈ కిడ్నాప్ నకు పాల్పడినట్టు గుర్తించినట్లు తెలియజేశారు. రౌడీ షీటర్ హేమంత్ కుమార్‌పై గతంలో కిడ్నాప్ కేసులు హేమంత్ పై త్వరలో పిడి యాక్ట్ పెట్టే ఆలోచన వుందన్నారు.

22న ఆస్ట్రేలియా అడ్మిషన్స్ డే

విశాలాంధ్ర -విశాఖసిటీ: విదేశీ విద్యను అభ్యసించాలి అనుకునే వారి కోసం యూని ఎక్స్పర్ట్స్ సంస్థ ఆస్ట్రేలియా అడ్మిస్సిన్స్ డే బుధవారం యూనిక్సుర్ట్స్ ఆఫీసులో నిర్వహిస్తామని వైజాగ్ బ్రాంచ్ మేనేజర్ అనిత కొమ్మరజు తెలిపారు. సోమవారం ద్వారకానగర్‌లోని యూనిక్సుర్ట్స్ సంస్థ కార్యాలయంలో మీడియా సమావేశంలో అమె మాట్లాడుతూ బుధవారం ఉదయం 11 గంటల నుండి ఆస్ట్రేలియా అడ్మిషన్స్ డే ప్రారంభం అవుతుందన్నారు. ఇందులో 15కి పైగా అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు. ఈ ఫెయిర్‌కి హాజరు కావడం ద్వారా అప్లికేషన్ ప్రాసెస్ వీసా సర్వీస్ స్కాలర్షిప్ ఎంపికలు తెలుసుకోవచ్చునని విద్యార్థులు పూర్తి చేసిన చదువు పని అనుభవాలు ప్రకారం ఆన్ స్పాట్ ప్రొఫైల్ అసెస్మెంట్ పొందుతారు అన్నారు. పూర్తి వివరాలుకు 7785 968 968 ను సంప్రదించవచ్చు అని పేర్కొన్నారు. ఈ సమావేశం లో బిజినెస్స్ డెవలప్మెంట్ ఆఫీసర్ రావాడ నాయుడు శారన్ సైదా రేఖ భవ్య తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు సకాలంలో అందించాలి

విశాలాంధ్ర - దేవీపట్నం: తెల్లరేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రతినెల నిత్యావసర సరుకులు సకాలంలో సరఫరా చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్ శివ శ్రీనివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశపు హాలులో ఏడు మండలాలకు సంబంధించిన జీసీసీ అధికారులతో, సీడీపీఓలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన పథకం స్కూళ్లకు, అంగన్వాడి కేంద్రాలకు, ఆశ్రమ పాఠశాలలకు సకాలంలో బియ్యం, పంచదార, చోడి పిండి తదితర వస్తువులు సకాలంలో సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సివిల్ సప్లై షాపులలో డివైజర్ లేని వారికి డివైజర్లు సరఫరా చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించి సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై అధికారి శివప్రసాద్, సివిల్ సప్లై డిఎం గణేష్ కుమార్, ఏఎంవో సి.శ్రీహరి, సీడీపీఓ సంధ్యారాణి, లక్ష్మి, జీసీసీ యస్‌యంయంయస్ రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర - మాకవరపాలెం: చిత్రలేఖనం ద్వారా సృజనాత్మకత అలవడుతుందని గౌతమి లలిత కళాశిక్షణ కేంద్రం వ్యవస్థాపకులు పి.రంగరాజు అన్నారు. గౌతమిలలిత కళాశిక్షణా కేంద్రం గత వారం రోజుల నుండి వివిధ అంశాలలో జరుపుతున్న పోటీలలో భాగంగా సోమవారం చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. 22వ తేదీన క్విజ్ పోటీలు, 24వ తేదీన నృత్య పోటీలు జరుగుతుందని కార్యదర్శి ఎం.శేషగిరిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పైడిపాల ఉపాధ్యాయులు కె.సీతారామ్మూర్తి, సన్ షైన్ పాఠశాల నుండి టి.శిరీష, స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గాలమ్మ ఆలయ పునఃనిర్మాణానికి పైలా విరాళం

విశాలాంధ్ర - చీడికాడ: మండలంలోని బి.సింగవరం గ్రామంలో దుర్గాలమ్మ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి టీడీపీ నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు పదివేల రూపాయలు కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యుల వినతిమేరకు ఈ నగదును అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో శరగడం శివ, శరగడం సత్తిబాబు, దాడి రామునాయుడు, శరగడం విశ్వనాథం, శరగడం దుర్గినాయుడు, రాపేటి తరుణ్, దాడి రాము తదితరులు పాల్గొన్నారు.

జామాయిల్ ట్రాక్టర్ బోల్తా: వ్యక్తి మృతి

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని చిడుమూరు గ్రామంలో జామాయిల్ లోడ్ కోసం తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన ట్రాక్టర్ బోల్తా పడింది. డ్రైవర్ సున్నం నాగేశ్వరరావు (32) అక్కడికక్కడే మృతి చెందాడు. శిక్షణ లేని డ్రైవర్లు, అతివేగంగా నడపడం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. చిడుమూరు దగ్గర జరిగిన ప్రమాదంలో మృతి చెందిన డ్రైవర్ స్వగ్రామం తెలంగాణ రాష్ట్రం బూర్గంపాడు మండలం తాళ్లగోమ్మూరు గ్రామానికి చెందినవాడని ఏఎస్‌ఐ మల్లికార్జున్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు సాగిస్తున్నట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

యోగాతో ఆరోగ్యం

విశాలాంధ్ర - నర్సీపట్నం: మానవుడు తనలోనున్న అతీతమైన శక్తిని తనకోసం వినియోగంలోకి తీసుకురావడమే యోగా ముఖ్య ఉద్దేశం అని యోగా గురువు ఉపేంద్ర సాయి అన్నారు. స్థానిక నలంద ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో సోమవారం ఏర్పాటు చేసిన శ్రీ ఋషి గురు యోగా, ధ్యానం, వ్యక్తిత్వ వికాసం కేంద్రం రెండవ బ్యాచ్ ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇది సాధారణ యోగ శిక్షణ కాదని, కరోనా తర్వాత అనేక ప్రత్యేకతలతో రూపొందించామన్నారు. యోగా, ధ్యానం ద్వారా ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు.

శిక్షణ పొందిన విద్యార్థులకు ధృవపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - పాయకరావుపేట: హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కనొస్సా ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులకు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో 3 నెలల పాటు శిక్షణ ఇచ్చి ధృవపత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమీషనర్ జి.ఘని, ప్రిన్సిపాల్ సోఫియా, పీఈటీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

22న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - మారేడుమిల్లి: ఈ నెల 22వ తేదిన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి ఎంపీపీ సార్ల లలిత కుమారి అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వీర కిషోర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



విశాలాంధ్ర - నాతవరం: మండలానికి చెందిన ఒక వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు నాతవరం ఎస్సై డి.లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని గుమ్ముడుగొండ గ్రామానికి చెందిన ఆడబాల వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కొద్దిరోజుల క్రితం గుమ్ముడుగొండ గ్రామ శివారు తాండవ నది ఒడ్డున ఉన్న జీడితోటకు వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారన్నారు. ఈయన కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో వెతికినప్పటికి ఆచూకి తెలియకపోవడంతో ఫిర్యాదు చేయడం జరిగిందని, కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఆ వ్యక్తి వయస్సు 44 సంవత్సరాలు, ఎత్తు 5.6 అడుగులు, చామనచాయ రంగు కలిగిన వ్యక్తి అన్నారు. షర్టు, లుంగీతో అదృశ్యమయ్యాడని, ఆచూకి తెలిస్తే 9100011130, 8332970770, 08932 287633 నెంబర్లకు తెలియజేయాలని సూచించారు.

పీడీఎఫ్ అభ్యర్థి రమాప్రభను గెలిపించాలి

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) అభ్యర్థి డాక్టర్ కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని కోరుతూ మండలంలోని అరకు సంతబయలు గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో సోమవారం గిరిజన సంఘం నాయకులు కరపత్రాలను పంచుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు టి.సూర్యనారాయణ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి, మెరుగైన విద్య, వైద్యం, ఉపాధి, ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల సమస్యలు పరిష్కారం కోసం రమాప్రభను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో గిరిజన సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏయూ వీసీ, రిజిస్ట్రార్‌పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపధ్యంలో ఆంధ్రా యూనివర్శిటీ వీసీ ఉన్నత పదవుల్లో ఉంటూ అధికారపార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా ప్రైవేట్ హోటల్‌లో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో హాజరైన ఆంధ్రాయూనివర్శిటీ విసి పివిజిడి ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్‌లపై చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. మద్దిలపాలెం పిఠాపురంకాలనీలో ఉన్న సిపిఎం విశాఖ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడుతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా ఉన్నత పదవుల్లో ఉన్నవారిని సైతం వైసిపి రంగంలో దింపి అడ్డదారుల్లో గెలవాలని చూస్తోందని ఎద్దేవాచేశారు. ఆంధ్రాయూనివర్శిటీ విసి, రిజిస్ట్రార్‌లు ఉన్నత పదవుల్లో ఉంటూ వైసిపి ప్రభుత్వానికి సేవల చేయడం సరైందికాదు. గవర్నర్, రాష్ట్ర ఎన్నికల అధికారి తక్షణమే విసి, రిజిస్ట్రార్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

22, 23 తేదీలలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్



విశాలాంధ్ర - అనకాపల్లి: ఈనెల 22, 23 తేదీలలో స్థానిక జీవీఎంసీ హై స్కూల్ లో జరిగే జిల్లాస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటలక్ష్మి తెలిపారు. సోమవారం స్థానిక బాయ్స్ హై స్కూల్లో జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ఏడి రవిబాబు అధికారులకు ,ఉపాధ్యాయులకు ఎగ్జిబిషన్ నిర్వహణపై పలు సూచనలు చేశారు. సైన్స్ ఫేర్ రిజిస్ట్రేషన్ లు 22వ తేది ఉదయం 7గంటలకు నమోదు చేయించుకోవాలని,

. ప్రాజెక్ట్ రిజిస్ట్రేషన్ చేసుకున్న వెంటనే మీ ప్రాజెక్ట్ ను మీకు కేటాయించిన గదిలో ప్రదర్శనకు సిద్ధముగా ఉండాలిని సూచించారు. ఒక ప్రాజెక్ట్ కు ఒక విద్యార్థి, ఒక గైడ్ టీచర్ కి మాత్రమే అనుమతించబడు తుందని తెలిపారు. కార్యక్రమం లో డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ కప్పల ప్రసాద్ , డిప్యూటీ ఈవో ప్రేమకుమార్ , ఏపీవో వెంకటేశ్వరరావు , ఏ ఎస్ ఓ ఎం. సత్య ప్రసాద్ , అనకాపల్లి, కశింకోట మండల విద్యాశాఖ అధికారులు దివాకర్ , చిట్టిబాబు , జీవీఎంసీ టౌన్ బాయ్స్ స్కూల్ హెచ్ఎం బ్రాహ్మజీ , పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీల్లో చోడవరం విద్యార్థులకు పతకాలు

విశాలాంధ్ర - చోడవరం: జాతీయ స్థాయి యోగా ఆన్లైన్ పోటీల్లో చోడవరం పతంజలి యోగ శిక్షణ కేంద్రం విద్యార్థులు పలు పతకాలు సాధించినట్లు యోగా గురువు పుల్లేటి సతీష్ సోమవారం తెలిపారు. జనవరి నెలాఖరున కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో శివ జ్యోతి యోగ కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి యోగ ఆన్లైన్ పోటీల్లో 8 నుండి 12 సంవత్సరాల బాలురు విభాగంలో పి.నిఖిల్ మొదటి స్థానం, ఏ.వినయ్ కార్తీక్ రెండవ స్థానం, ఎస్.ఆశిష్ మూడవ స్థానంలోను, బాలికల విభాగంలో పి.లాస్యశ్రీ మొదటి స్థానం, 12 నుండి 15 సంవత్సరాలు బాలుర విభాగంలో జి.హేమంత్ శ్రీను మొదటి స్థానం, పి. సాయి సుధీర్ రెండవ స్థానం, బాలికల విభాగంలో వి.వెన్నెలశ్రీ మొదటి స్థానం, 15 నుండి 20 సంవత్సరాలు బాలురు విభాగంలో జి. లయ వర్ధన్ మొదటి స్థానం, పి.పవన్ కుమార్ రెండవ స్థానం, రామ్ చరణ్ మూడవ స్థానంలోను, 30 నుండి 40 సంవత్సరాల విభాగంలో కె.సంతోష్ మొదటి స్థానం, 40 నుండి 50 సంవత్సరాల విభాగంలో టి.మురళి కృష్ణ మొదటి స్థానం, 50 నుండి 60 సంవత్సరాల విభాగంలో యోగ టీచర్ బి.గణేష్ మొదటి స్థానం, డాక్టర్ బంగారు కృష్ణ రెండవ స్థానంతో బాటు మరో 15 మంది విద్యార్థులు విజయం సాధించి చోడవరానికి మంచి పేరు తీసుకొచ్చినట్లు యోగ గురువు పుల్లేటి సతీష్ తెలిపారు. విజేతలను యోగ కేంద్రం అధ్యక్షులు పసుమర్తి అశోక్, సీనియర్ జర్నలిస్ట్ ఓరుగంటి రాంబాబు, పసుమర్తి గుప్తా, ఉప్పల నానాజీ, ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జెర్రిపోతుల రమణాజీ లాయర్ శ్రీనివాస్ తదతరులు అభినందించారు. అనకాపల్లి జిల్లా పతంజలి యువభారత్ అధ్యక్షులుగా యోగా గురువు పుల్లేటి సతీష్ ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా పతంజలి సంరక్షకులు సాయి నాగేశ్వరరావు, పతంజలి స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షులు దొరమ్ నాయుడు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బ్యూరో -విశాఖపట్నం: విశాఖలో మార్చి నెలలో జరగబోయే జి- 20 గ్లోబల్ సమ్మిట్లకు వివిధ దేశాల నుండి పెట్టుబడిదారులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులు నగరానికి వస్తున్నారనే నెపంతో జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు కోస్టల్ బ్యాటరీ నుండి పార్క్ హోటల్ వరకు ఉన్న బీచ్ రహదారి పరిసర ప్రాంతాలలో ఫుట్ పాత్ మీద ఎన్నో ఏళ్ల నుండి వ్యాపారాలు చేసుకుంటున్న తోపుడుబండ్లును, చిరువ్యాపారస్తులను అన్యాయంగా తొలగించడం అన్యాయం అంటూ సోమవారం జీవీఎంసీ కార్యాలయం వద్ద తోపుడుబండ్ల కార్మికులంతా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా స్పందనలో కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. తక్షణం రోడ్లపై తోపుడుబండ్లను తొలగింపు నిలుపుదల చేయాలని, ఎక్కడ వారికి అక్కడే వీధి వర్తకుల చట్టం-2014 ప్రకారం ఉపాధి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. సదస్సులు, సుందరీకరణ పేరుతో మా బ్రతుకులు రోడ్డుపాలు చేయొద్దని, మా కుటుంబాలు చిరు వ్యాపారాలు పైన ఆధారపడి జీవిస్తున్నాయని వీధి వ్యాపారుల మహిళలు తెలియజేశారు.

జగనన్న గెలుపు కోసం కలిసికట్టుగా పని చేద్దాం

విశాలాంధ్ర - పాడేరు: వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఆదివాసీలకు చేకూర్చిన లబ్ధిని వివరించి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు అంతా కలిసి పనిచేద్దామని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. పాడేరులోని శ్రీ మోదకొండమ్మ ఆడిటోరియంలో సోమవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు, గృహసారథులు, పార్టీ శ్రేణులు ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసిలకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో గిరిజనులకు అత్యధిక లబ్ధి చేకూరిందని దానిని వివరించి ఓట్లుగా మలుచుకోవడంలో విజయవంతం కావాలని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి పనినీ వివరించేందుకు ప్రజలకు అవగాహన కల్పించేందుకు సిద్ధంగా ముందుకు రావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు నియోజకవర్గం పరిశీలకులు చొక్కాకుల వెంకటరావు , ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ శతక బుల్లి బాబు , ఏఎంసి చైర్మన్ కూతంగి సూరిబాబు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మినుములు సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో మృత్యు ఘోషను ఆపండి

విశాలాంధ్ర - దేవీపట్నం: మన్యంలో మృత్యువాత పడుతున్న విద్యార్థుల మరణాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి లోతా రామారావు ఆధ్వర్యంలో వివిధ సంఘాల నాయకులు సోమవారం రంపచోడవరం ఐటిడిఏ కార్యాలయం ఎదుట భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లోతా రామారావు మాట్లాడుతూ దేవీపట్నం మండలం మునినిగుంట ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో వరుసగా వారం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థినీలు మృతి చెందగా ప్రభుత్వ అధికారులు, యాజమాన్యం నిర్లక్ష్య ధోరణికి మిగిలిన విద్యార్థినీలు వారి తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనలకు గురై తమ పిల్లలను ఇళ్ళకు తీసుకు వెళితే సమస్యకు పరిష్కారం చూడాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు. తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.

ఏఎన్ఎం ల నియామకాలు చేపట్టి భద్రత పట్ల తల్లిదండ్రులకు భరోసా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి, జిల్లా నాయకులు సాదల విద్యా సాగర్ రెడ్డి, కంభం శాంతి రాజు, బట్ల మల్లి రెడ్డి, చవలం రాంబాబు, గొల్ల రవికుమార్ రెడ్డి, రంపచోడవరం మండల అధ్యక్షుడు పూసం బాలుదొర పాల్గొన్నారు.

పెదవలస సచివాలయంలో రైతులకు ఈకేవైసీ



విశాలాంధ్ర - జికేవీధి: జికేవీధి మండలం పెదవలస సచివాలయం వద్ద సోమవారం రైతులకు ఈకేవైసి చేయిస్తున్నామని అగ్రికల్చర్ అసిస్టెంట్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవలస పంచాయతీ దోకులూరు, చాపరాతిపాలెం, కొక్కితపాడు, రంపులు, బందవీధి గ్రామాల్లోని ఆర్ఓఎఫ్ పట్టాలు, రెవెన్యూ పట్టాలకు సంబంధించిన రైతులకు ఈకేవైసి ఈ క్రాప్, పీఎం కిసాన్ నమోదు కూడా చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, రైతులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: క్రీడల ద్వారా మానసికంగా, శారీరకంగా ఉల్లాసంగా ఉండేందుకు దోహదపడతాయని సన్ సీఎండి శ్రీకాంత్ జాస్తి అన్నారు. సన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం ఆధ్వర్యంలో సోమవారం పోర్టు స్టేడియంలో స్పోర్ట్స్ వీక్ అన్ స్టాపబుల్ క్రీడా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ఆయన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తితో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి గాలిలోకి బెలూన్స్ ఎగరేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజులపాటు క్రీడ ఉత్సవాలు జరుగుతాయి అన్నారు. క్రికెట్, కబడ్డీ, ఫుట్బాల్, ఇండోర్ గేమ్స్ తదితర క్రీడలు విద్యార్థులకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆశా జాస్తి మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే ఉజ్వల భవిష్యత్ విద్యార్థుల సొంత తమన్నారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సభ్యులు విద్యార్థిని విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘాట్‌రోడ్డులో ఆర్టీసీకి తప్పిన ముప్పు

విశాలాంధ్ర - మారేడుమిల్లి: మారేడుమిల్లి చింతూరు ఘాట్ రోడ్డులో ఆర్టీసీ బస్‌కు పెను ప్రమాదం తప్పింది. కాకినాడ డిపోకు చెందిన ఆర్టీసీ బస్ భద్రాచలం వెళుతుండగా ఘాట్ రోడ్డులో బస్ బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. డ్రైవర్ చాకచక్యంగా పక్కనే ఉన్న దుర్గమ్మ గుడికి ఢీకొట్టగా ఆగిపోయింది. అదృష్టవశాత్తు బస్ బోల్తా పడకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర - చోడవరం: చోడవరం - చీడికాడ రోడ్డులో గల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం స్థానిక విశ్వ బ్రాహ్మణుల సంఘం ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈ నెల 18 నుండి 20 వరకు భక్తులు, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాల్లో స్వామిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - చింతపల్లి: మన్య ప్రాంతంలోని గిరి గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలనే సత్సంకల్పంతో గిరి గ్రామాలలో సివిక్ యాక్షన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సిఆర్పిఎఫ్ ఈ/234 పటాలానికి చెందిన ఆఫీసర్స్ కమాండెంట్ జీవన్ మూర్తి అన్నారు. స్థానిక సిఆర్పిఎఫ్ పి ఆర్ ఓ అనిల్ ఆధ్వర్యంలో మండలంలోని చౌడుపల్లి పంచాయతీ చవటపాడు గ్రామంలో సివిక్ యాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజనులకు రేడియోలు, యువతకు వాలీబాల్ కిట్లు, చిన్నారులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన జీవన్ కుమార్ మాట్లాడుతూ మారుమూల గిరి గ్రామాలలో నిరుపేద గిరిజనులకు సకల సౌకర్యాలు కల్పించాలని సదుద్దేశంతో సివిక్ యాక్షన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్లు, జవాన్లతో పాటు, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ , ఎస్సై రమణ, సివిల్ పోలీసులు, గ్రామ పెద్ద గొల్లోరి మంగు తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు చట్టాలపై అవగాహన



విశాలాంధ్ర - నాతవరం: జిల్లా ఎస్పీ ఎంఎస్.గౌతమిశాలి ఆదేశాల మేరకు సోమవారం నాతవరం జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. నాతవరం ఏఎస్ఐ విజయ్‌కుమార్, హెచ్‌సి రాంబాబులు బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని, గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిడి కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోడిపందేల శిబిరంపై దాడి

విశాలాంధ్ర - కొయ్యూరు: మండలంలోని చింతవానిపాలెం గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న కోడిపందేల శిబిరంపై కొయ్యూరు పోలీసులు దాడులు నిర్వహించారు. పేకాట కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో దాడులను నిర్వహించిన పోలీసులకు ఆరుగురు వ్యక్తులు పట్టుబడ్డారు. పట్టుబడ్డ పందెం రాయళ్ల వద్ద నుండి ఐదు కోడిపుంజులను ఐదు బైకులను వెయ్యి రూపాయలు నగదును స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ఐ రాజారావు తెలిపారు. కోడి పందాలు నిర్వహిస్తున్నారన్న ముందస్తు సమాచారంతో ఏపీఎస్పీ సిబ్బంది సహాయంతో కోడిపందాల శిబిరంపై దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ తెలిపారు.

డిప్లమో విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర - పీఎం పాలెం: పిఎంపాలెం సాంకేతిక కాలేజ్ డిప్లమో రెండో సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థి ఉరివేసుకుని ఆత్మహత్య పాల్పడిన సంఘటన తీవ్రంగా కలకలం రేపింది. ఆ విద్యార్థి మృతదేహాన్ని కెజిహెచ్ పోస్టుమార్టం తరలించారు. విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్న పీఎం పాలెం పోలీసులు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.